నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

ఆదివారం 26 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 26, 2023 | KARIMNAGAR | పేజీలు : 16 PAGES

..2లో

## నేడు జగిత్యాల, వేములవాడకు

# అధినేత కేసీఆర్





జగిత్యాలలో సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీ దీవకొండ దామోదర్‌రావు, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ రమణ, తదితరులు

### ప్రజా ఆశీర్వాద సభలకు హాజరుకానున్న ప్రగతి ప్రదాత

- భారీ జన సమీకరణకు సన్నాహాలు
- జగిత్యాలలో ఏర్పాట్లను పరిశీలించిన రాజ్యసభ సభ్యుడు దీవకొండ దామోదర్‌రావు
- మరో జగిత్యాల జైత్రయాత్ర కావాలని పిలుపు
- వేములవాడలో పరిశీలించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్
- ఇప్పటి వరకు పదకొండు సభలు సక్సెస్
- ఎన్నికల వేళ ప్రజలను చైతన్యం చేసిన గులాబీ బాస్
- బీఆర్‌ఎస్ శ్రేణుల్లో జోష్

అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్న ప్రగతిప్రదాత, ముఖ్యమంత్రి కేసీఆర్, నేడు జగిత్యాల, వేములవాడకు రానున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పదకొండు సభల్లో పాల్గొని జోష్ నింపిన ఆయన, బీఆర్‌ఎస్ అభ్యర్థులు డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్, చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా ఆదివారం నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభలకు హాజరుకానున్నారు. ఆయాచోట్ల బీఆర్‌ఎస్ నాయకులు అన్ని ఏర్పాట్లు చేశారు. విజయవంతం కోసం భారీగా జన సమీకరణ చేస్తున్నారు. శనివారం జగిత్యాలలో రాజ్యసభ సభ్యుడు దీవకొండ దామోదర్‌రావు, ఎమ్మెల్సీ ఎల్ రమణ, బీఆర్‌ఎస్ అభ్యర్థి సంజయ్ కుమార్, వేములవాడలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ ఏర్పాట్లను పరిశీలించారు. నియోజకవర్గాలను అన్నివిధాలా అభివృద్ధి చేసిన అధినేత కేసీఆర్‌కు కృతజ్ఞత తెలిపేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.- **రాజన్న సిరిసిల్ల, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ)/ వేములవాడ/ జగిత్యాల కలెక్టరేట్**

# బండి సంజయ్ పెద్ద దొంగ



కొత్తపల్లి: బావుపేట రోడ్‌షోలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్

- గుండెపోటు డ్రామాలతో ఎంపీగా గెలిచిండు
- టికెట్లు అమ్ముకుని కోట్లు సంపాదించిండు
- ఆ ఆరోపణలతోనే అధ్యక్ష పదవి ఊడింది
- ఆయనకన్నా పెద్ద హిందువును నేనే
- టీటీడీ, ఇస్కాన్ టెంపుల్స్ కడుతున్నా
- బండి ఒక్కటైనా కట్టిండా?
- రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ అమ్ముకున్నది
- అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి
- కరీంనగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్
- బావుపేట, కరీంనగర్‌లోని పలు డివిజన్లలో విస్తృత ప్రచారం

.. 16లో

## కాంగ్రెస్‌ను నమ్మితే

# కరెంట్ ఖతమే..

- ఆ పార్టీకి అవకాశమిస్తే మోటర్లకు మీటర్లస్తయి
- ఉచిత కరెంట్ లేకుంట పోతది
- ఎవుసాన్ని నమ్ముకున్న రైతుల బతుకు ఆగమైతది
- మళ్లీ పాత రోజులు వస్తయి
- బాయిలకాడ జాగారమే అయితది
- ఆ నాయకులను నమ్మనే నమ్మద్దు
- కేసీఆర్‌ను గెలిపించుకుంటేనే మనకు బతుకు
- తేల్చి చెబుతున్న అన్నదాతలు



*యాభై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో కరెంటు సరిగా లేక అనేక కష్టాలు అనుభవించామని, మళ్లీ ఆ పార్టీని నమ్మితే కరెంట్ ఖతమైతుందని, ఒకప్పటి లాగానే బాయిలకాడ రాత్రి పూట నిద్రలు తప్పవని రైతులు ఆందోళన చెందుతున్నారు. మోటర్లకు మీటర్లు పెడితే బిల్లులు కట్టలేక భూములు పడావు పెట్టాల్సి వస్తుందని చెబుతున్నారు. కాంగ్రెసోళ్లు చెబుతున్నట్టు రైతులు 10 హెచ్‌పీ మోటర్ కొనే పరిస్థితి ఉంటదా? అని, అంత ఖర్చు ఎవరు భరిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఆపార్టీ వచ్చేది లేదు.. సచ్చేది లేదు గానీ, పనికిరాని ముచ్చట్లు చెబుతున్నదని, దానిని రైతులెవరూ నమ్మరని స్పష్టం చేస్తున్నారు. రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటున్న బీఆర్‌ఎస్‌కే తమ మద్దతు ఉంటుందని చెబుతున్నారు.* **- కరీంనగర్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

### 3 గంటలు సరిపోతదా?

మూడు గంటల కరెంటు ఇస్తే కనీసం 30 గుంటలు సాగు చేసే కూరగాయల తోటలకు, పంటలకు కూడా సరిపోదు. 10 హెచ్‌పీ మోటర్లు రైతులకు భారమవుతయి. అంతేకాకుండా కరెంట్ కనెక్షన్లకు ఇండస్ట్రీయల్ సర్వీస్ వైర్లు తీసుకోవాల్సి వస్తది. కెపాసిటీ పెరిగి ట్రాన్స్‌ఫార్మర్ల మీద భారం పడుతుంది. అవి పేలిపోతయి. గ్రామాల్లో 5 హెచ్‌పీ మోటర్లే సరిగా లేవు. అలాంటిది 10 హెచ్‌పీ ఎలా వాడతరు? ఇది రైతులకు సాధ్యం కాదు. రైతులకు కష్టాలు మళ్లీ మొదలైతయ్. మోటర్లకు మీటర్లు పెట్టే కుట్ర చేస్తున్నరని ఇయ్యాలే తెలిసింది. కాంగ్రెస్, బీజేపీని ఇంక నమ్ముతమా..? ప్రస్తుతం కేసీఆర్ ప్రభుత్వం 24 గంటల కరెంటిస్తున్నది. రైతులకు కావల్సినంత భూగర్భ జలాలున్నయి. దీంతో ఎవుసం సక్కగా సాగుతున్నది. మళ్ల కేసీఆరే రావాలి. ఆయనొస్తనే తెలంగాణ పచ్చగుంటది.

**- తోట రమేశ్, గోపాల్‌పూర్ (కరీంనగర్ రూరల్)**

..మధ్యపేజీలో



### ధరణి జోలికొస్తే ఊరుకోం

పాతపద్ధతి రెవెన్యూ వ్యవస్థ వస్తే మళ్ల ఇబ్బందులు తప్పయి. మళ్లీ రికార్డులు పాత పద్ధతిలోకే వెళ్తే రెవెన్యూ వ్యవస్థలో తప్పులు జరిగే అవకాశం ఉంది. కాంగ్రెసోళ్లు మళ్ల పాతది తెస్త అంటున్న. అట్లయితే దళారుల రాజ్యమొస్తది. ధరణి పోర్టల్‌లోనే రెవెన్యూ వ్యవస్థను కొనసాగించాలి. ధరణి వచ్చిన తరువాతే పేదల భూములకు రక్షణ ఉంది. ఆన్‌లైన్‌తో మోసాలు తగ్గిపోయినై. ఎప్పుడు చూసినా మన భూమి వివరాలు కండ్ల ముందే ఉంటయి. ధరణి పాసుబుక్‌తో సెల్ నెంబర్ జత చేయడం వల్ల మోసం చేయడానికి అవకాశం లేదు. రైతుల వేలి ముద్రలతోనే రికార్డులు ఓపెనవుతయి. మరొకరి పేరు పైకి మార్చే పరిస్థితి లేదు. మనకు సంబంధించిన వివిధ సర్వే నంబర్లలోని భూమి రికార్డులు ఒకే పాసు పుస్తకంలో రికార్డు కావడంతో, పహాణీలలో మన రికార్డులు భద్రంగా ఉంటయి. ఇంత మంచి ధరణి జోలికొస్తే ఊరుకునే ప్రసక్తే లేదు.

**-గుజ్జుల లక్ష్మారెడ్డి, గుజ్జులపల్లి(కరీంనగర్ రూరల్)**



మానకొండూర్ రూరల్: ఊటూర్‌లో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, పక్కన బీఆర్‌ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్

## కాంగ్రెస్‌కు ఓటేస్తే తెలంగాణ ఆగమైతది

- బీఆర్‌ఎస్‌ను గెలిపించుకుంటేనే అభివృద్ధి కొనసాగుతది
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్
- కాంగ్రెస్ హామీలకు గ్యారెంటీ లేదు
- బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ రసమయి బాలకిషన్
- మానకొండూర్ మండలంలో విస్తృతంగా ప్రచారం

.. 16లో